క్లుప్తంగా

సజావుగా సర్వసభ్య సమావేశం



మట్లాడుతున్న ఎంపీపీ శంకర్

గొల్లపల్లి: స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ నక్క శంకర్ అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. మండలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటు పడాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి జరిగే సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడం తగదన్నారు. సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవోకు సూచించారు. ఎంపీడీవో నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు, తహసీల్దార్ దూలం మధు, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ బాధ్యత అందరిదీ

జగిత్యాల: అడవుల సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని ప్రిన్సిపాల్ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ గ్రీన్ ఆడిట్ సెల్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. గ్రీన్ ఆడిట్ సెల్ కన్వీనర్ జ్యోతిలక్ష్మి, నోడల్ ఆఫీసర్ పడాల తిరుపతి, ప్రోగ్రాం ఆఫీసర్లు హర్‌జ్యోత్‌కౌర్, కిరణ్మయి, సత్యప్రకాశ్, గ్రీన్ ఆడిట్ సెల్ సభ్యులు మానస, చంద్రయ్య పాల్గొన్నారు.

అంతర పంటలతో అధిక లాభాలు

జగిత్యాలరూరల్: అంతర పంటలతో రైతులు అధిక లాభాలు సాధించవచ్చని జగిత్యాల అర్బన్ ఏవో వినీల అన్నారు. ఈ మేరకు మంగళవారం జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామంలో ఆయిల్‌పామ్ సాగుచేసిన రైతులు సురకంటి రాజేశ్వర్‌రెడ్డి, జుంబర్తి శంకర్, సంగెం భాస్కర్‌కు వీబీ98 మినుము విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగుచేస్తున్న రైతులు అందులో అంతరపంటగా మినుము వేసేందుకు ప్రభుత్వం విత్తనాలు అందజేస్తోందని పేర్కొన్నారు. ఏఈవో గంగలక్ష్మి, వార్డు మెంబర్ బద్దం రాజిరెడ్డి పాల్గొన్నారు.

మల్లన్న అగ్నిగుండాలు



అగ్నిగుండాల పూజలో భక్తులు

కథలాపూర్: మండలంలోని ఊట్‌పెల్లి గ్రామంలో మల్లికార్జునస్వామి అగ్నిగుండాల కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అగ్నిగుండం నుంచి నడిచి వెళ్లారు. ఉత్సవాల్లో బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ నేత గోలి మోహన్, సర్పంచ్ గజ్జెల స్వామి, ఎంపీటీసీ బాదినేని రమేశ్, ఉప సర్పంచ్ ఏజీబీ గణేశ్, డైరెక్టర్ ఏజీబీ మహేందర్ పాల్గొన్నారు.

రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



పంట పొలాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

కొడిమ్యాల: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో కాటుక తెగులు ఆశించే అవకాశం ఉందని, రైతులు నివారణ చర్యలు చేపట్టాలని టీఏఏటీటీసీ (ఏరువాక కేంద్రం) శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని తిప్పాయపల్లి, నల్లగొండ గ్రామాల్లో డీఏఏటీటీసీ (ఏరువాక కేంద్రం) శాస్త్రవేత్తలు మదన్‌మోహన్‌రెడ్డి, మధుకర్, రాజేంద్రప్రసాద్, శ్రావణి రైతుల వరిపంట పొలాలను పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి జ్యోతి, ఏఈవో శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ రైతు కోఆర్డినేటర్ లచ్చిరెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

వైద్యులు సామాజిక సేవలో పాల్గొనాలి

మెట్‌పల్లి: ప్రైవేట్ వైద్యులు సామాజిక సేవలో పాల్గొనాలని జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్ సూచించారు. నిక్షయ మిత్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలో మంగళవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 30మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషణ్ కిట్లు పంపిణీ చేశారు. అధ్యక్షుడు గంగసాగర్, ఆనంద్‌బాబు, విద్యాసాగర్, జాకబ్ కిరణ్, వెంకట్‌రెడ్డి, రమేశ్ రెడ్డి ఉన్నారు.

ప్రారంభానికి ముందే పగుళ్లు..

- నాసిరకంగా శ్మశాన వాటిక నిర్మాణ పనులు
- కాలం చెల్లిన సిమెంట్ వాడకం
- రూ.కోటి నిధులు మంజూరు
- పట్టించుకోని అధికారులు



గోడకు పగుళ్లు



అసంపూర్తిగా శ్మశాన వాటిక నిర్మాణ పనులు

రాయికల్: పట్టణంలో అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు గాను ప్రభుత్వం టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వారా శ్మశాన వాటిక నిర్మాణం కోసం 2021లో రూ.కోటి నిధులు మంజూరు చేసింది. నిధులు మంజూరై ఏడాదిన్నర గడుస్తున్నా.. చేసిన పనుల్లో నాణ్యత లోపించాయి. పనులు సైతం నత్తనడకన సాగుతున్నాయి.

నాసిరకంగా పనులు.. పర్యవేక్షణ కరువు

రూ.కోటితో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులు నత్తనడకన సాగడంతో పాటు నాణ్యత లోపించింది. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నారు. నిర్మాణ పనులకు గడ్డకట్టిన సిమెంట్‌ను వినియోగించడం, క్యూరింగ్ సరిగా చేపట్టకపోవడంతో నిర్మాణ దశలోనే గోడలకు పగుళ్లు ఏర్పడుతున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో తూతూమంత్రంగా నిర్మాణ పనులు చేపడుతున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

పనులు పూర్తయ్యేదెప్పుడో..?

రాయికల్ పట్టణంలో శ్మశాన వాటిక లేకపోవడంతో గతంలో గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో రూ.5 లక్షల నిధులతో శ్మశాన వాటిక నిర్మించారు. ఈ నిధులు సరిపోకపోవడంతో ఉపాధిహామీ పథకం ద్వారా గతంలో రూ.10 లక్షలు కేటాయించారు. ఈ నిధుల ద్వారా బోరు, ప్రహరీ నిర్మాణం, బట్టలు మార్చుకోవడం కోసం గదులను చేపట్టాల్సి ఉండగా కేవలం రూ.3 లక్షల నిధులతో నామమాత్రంగా పనులు అసంపూర్తిగా చేశారు. ప్రస్తుతం మున్సిపాలిటీగా మారడంతో రూ.కోటి నిధులు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్ లేకపోవడంతో నిర్మాణ పనులు నాసిరకంగా కొనసాగుతున్నాయని పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి శ్మశాన వాటిక నిరఆమణ పనులను సకాలంలో పూర్తయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

పనులు పర్యవేక్షిస్తాం



రాయికల్‌లోని శ్మశాన వాటిక నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నాణ్యత లేకుంటే సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటాం. సకాలంలో పూర్తి చేసి ప్రారంభిస్తాం.
– సంతోష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్

తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి



సమావేశంలో పాల్గొన్న చైర్మన్ హన్మండ్లు

రాయికల్: పట్టణంలో తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. ఈ మేరకు మంగళవారం రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలో వందల సంఖ్యలో పందులు చనిపోతున్నాయని, మిగిలిన పందులను కూడా తరలించాలని, దోమలతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డుల్లో ఫాగింగ్ చేయాలన్నారు. రంజాన్ మాసం వస్తున్నందున మసీదుల వద్ద ఏర్పాట్లు చేయాలని, పాతబస్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కమిషనర్ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి ఎద్దడి నివారణకు నీటి ట్యాంకర్లను ఎంగేజ్ చేస్తామన్నారు. సమావేశంలో 36 అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ రమాదేవి, కౌన్సిలర్లు కన్నక మహేందర్, సాయికుమార్, శ్రీధర్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, అన్వరిబేగం, అనుమల్ల దివ్య, కల్లెడ సునీత, శ్రీరాముల సువర్ణ, మ్యాకల కాంతారావు, మ్యాకల అనురాధ పాల్గొన్నారు.

మహిళలు ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలి



శిక్షణ శిబిరంలో డీఆర్డీవో లక్ష్మీనారాయణ

మల్లాపూర్: నిరుద్యోగ ఎస్సీ మహిళలు ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్, మగ్గం వర్క్స్ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీవో లక్ష్మీనారాయణ సూచించారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పద్మశాలి సంఘం భవనంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్, మగ్గం వర్క్స్ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని మహిళలు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. స్వయం ఉపాధిలో భాగంగా మహిళలకు 90 రోజుల శిక్షణతో పాటు ఉచితంగా కుట్టు మిషన్ అందించి నైపుణ్యం సాధించిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఎంపీటీసీ ఆకుతోట రాజేశ్, నాయకులు క్యాతం సురేశ్, బొక్కల నాగరాజు, నుతిపెల్లి రాజం, సన్ సిల్క్స్ ట్రైనింగ్ నిర్వాహకులు రవి, రాజేశ్వరి, యజ్ఞశ్రీ, మౌన్యశ్రీ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు పేస్కేల్ వర్తింపజేయాలి



సమావేశమైన ఫీల్డ్ అసిస్టెంట్లు

జగిత్యాలటౌన్: సెర్ప్ ఉద్యోగులకు అమలు చేస్తున్నట్లుగానే ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు పేస్కేల్ వర్తింపజేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం రమేశ్ కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్స్ అసోసియేషన్ జగిత్యాల శాఖ సమావేశం జరిగింది. ఉపాధ్యక్షుడు పొన్నం రాజు, గోగికార్ శ్రీనివాస్, సాగర్, కొలపాక రాజు, శంకర్, లక్ష్మణ్, రాజు పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

జగిత్యాలజోన్: టీసెర్ప్ ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సెర్ప్ సిబ్బంది నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని డీఆర్డీఏ పీడీ లక్ష్మీనారాయణ ఆదేశించారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో జగిత్యాల, చొప్పదండి నియోజకవర్గ సెర్ప్ సిబ్బంది సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు సంబంధించి 2022–23 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లా అదనపు ప్రాజెక్ట్ అధికారి సుధీర్, స్త్రీనిధి రీజినల్ మేనేజర్ ఆనందరావు, డీపీఎంలు మానిక్‌రెడ్డి, వెంకటేశం, మల్లేశం, వనజ, ఎంజీ నేషనల్ ఫెలో నవ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు



కోరుట్ల: అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్



మల్యాల: అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీలు

కోరుట్ల: పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ హేమలత, కౌన్సిలర్ సునీత పాల్గొన్నారు.

మల్యాల: మండలంలోని పలు గ్రామాల్లో పోషణ పక్షోత్సవాలు ప్రారంభించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు రజిత, కళావతి రూప, అనురాధ, మమత పాల్గొన్నారు.

రాయికల్: మండలంలోని మూటపల్లిలోని అంగన్‌వాడీ–1 కేంద్రంలో మంగళవారం పోషకాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు గంగమ్మ, రాజమ్మ పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని తక్కళ్లపెల్లిలో పోషణ్ పక్షోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ టీచర్లు కోట రజిత, రాణిలక్ష్మి, పద్మాంజలి, రాణి పాల్గొన్నారు.

ధర్మపురి: ఐసీడీఎస్ కార్యాలయంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ప్రాజెక్టు పరిధిలోని సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పెగడపల్లి: మండలంలోని పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్లు మహేశ్వరి, సరోజన, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కొడిమ్యాల: మండలంలోని పూడూరు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు ఉగాది వేడుకలు



సారంగాపూర్: రేచపల్లి ఉన్నత పాఠశాలలో..



జగిత్యాల: పచ్చడితో చిన్నారులు

జగిత్యాలరూరల్: మండలంలోని పొరండ్ల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. హెచ్ఎంలు రాంరెడ్డి, సత్యనారాయణ, రజిత పాల్గొన్నారు.

మల్లాపూర్: మండలంలోని కుస్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తుగా ఉగాది పండుగ జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. ఉపాధ్యాయులు షాహబాజ్ హుస్సేన్, శృతి, సునీత, గణేశ్, లహరి, సంజన పాల్గొన్నారు.

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్‌లో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడిని తయారుచేసి అందరికీ పంచిపెట్టారు. డైరెక్టర్ హరిచరణ్‌రావు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని కొమటికొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ముందస్తుగా ఉగాది వేడుకలు నిర్వహించారు. సర్పంచు శ్రీనివాస్ పాల్గొన్నారు.

వెల్గటూర్: ఎండపల్లి మండలం గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో ఉగాది వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చందూరి రాజిరెడ్డి, సర్పంచ్ పొన్నం తిరుపతి గౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ గొల్లపల్లి శిరీష, ఉపాధ్యాయులు రమాదేవి, శ్రీనివాస్, నరేశ్‌కుమార్, శ్రీలత పాల్గొన్నారు.

మెట్‌పల్లి: పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సారంగాపూర్: మండలంలోని రేచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉగాది ముందస్తు వేడుకలను నిర్వహించారు.

పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు



పురస్కారం ప్రదానం చేస్తున్న పెన్షనర్స్

జగిత్యాలటౌన్: శుభకృత్ నామ ఉగాది పండుగను పురస్కరించుకుని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యతకు కృషి చేస్తున్న జిల్లాలోని 16మంది పెన్షనర్లకు సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా పురస్కారాలు ప్రదానం చేశారు. పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిఅశోక్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, ఎండీ వకీల్, గౌరిశెట్టి విశ్వనాథం, పీసీ హన్మంతరెడ్డి, వి.ప్రకాష్‌రావు, ఎండీ యాకూబ్, కె.సత్యనారాయణ, మహిళా కార్యదర్శి కరుణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి



సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు

వెల్గటూర్: మండలంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం ఎంపీపీ కూనమల్ల లక్ష్మి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చల్లూరి రాంచంద్రం ఆధ్వర్యంలో చెగ్యాం గ్రామంలో నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం కష్టపడి పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. సర్పంచ్ రామిల్ల లావణ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, మండల ఉపాధ్యక్షుడు సంకోజు తిరుమలాచారి, మండల మహిళా అధ్యక్షురాలు సింధూజరెడ్డి, గ్రామ అధ్యక్షుడు సత్తయ్య పాల్గొన్నారు.

ఎన్నికల హామీల అమలులో ఎమ్మెల్యే విఫలం



మాట్లాడుతున్న కృష్ణారావు

మెట్‌పల్లి: ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పూర్తిగా విఫలమయ్యారని ధర్మపురి దేవస్థానం కమిటీ మాజీ అధ్యక్షుడు జువ్వాడి కృష్ణారావు విమర్శించారు. ఈ మేరకు మండలంలోని కొండ్రికర్లలో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, లేకుంటే గ్రామస్తులతో కలిసి ఆందోళన చేస్తామన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, నాయకులు ఇల్లెందుల రాజు, వాసం అజయ్ ఉన్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే

జగిత్యాలక్రైం: మద్యం తాగి వాహనం నడిపితే జైలుకు వెళ్లడం తప్పదని జగిత్యాల ట్రాఫిక్ ఎస్సై రాము అన్నారు. ఈ మేరకు ఇటీవల డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 41 మందికి కోర్టులో హాజరుపరచగా మంగళవారం వారికి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జితేందర్ రూ.42వేల జరిమానా విధించారు. అనంతరం వీరికి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి



మృతి చెందిన గొర్రెలను పరిశీలిస్తున్న పశువైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: మండలంలోని కొమటికొండాపూర్ గ్రామంలో దానవేని మల్లయ్యకు చెందిన గొర్రెలు కుక్కల దాడిలో మృతి చెందాయి. సోమవారం ఆయన జీవాలను మేపి, పాకలో తోలాడు. రాత్రి వీధి కుక్కల దాడి చేయగా 19 గొర్రెలు చనిపోయాయి. మంగళవారం పశు వైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి వాటిని పరిశీలించారు. సుమారు రూ.2 లక్షలు నష్టం జరిగినట్లు తెలిపారు. పరిహారం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. గాయపడిన జీవాలకు చికిత్స అందించారు.

మల్లయ్యకు పరిహారం చెల్లించాలి

మల్లయ్యకు ప్రభుత్వం పరిహారం ప్రభుత్వం అందించి, ఆదుకోవాలని అఖిల భారత యాదవ మహాసభ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు రెబ్బటి రాజేందర్ యాదవ్ కోరారు. మంగళవారం కొమటికొండాపూర్ వెళ్లి, మృతిచెందిన గొర్రెలను పరిశీలించారు.

సంక్షిప్త వార్తలు

✦దరఖాస్తులు స్వీకరణ

రాయికల్: మండలంలోని వీరాపూర్‌లో బీజేపీ నియోజకవర్గ నాయకులు ముదుగంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ యోజన పథకం కింద మంగళవారం దరఖాస్తులు స్వీకరించారు.

✦భగవద్గీత శ్లోకాలు పఠించాలి

జగిత్యాల: భగవద్గీత శ్లోకాలు అందరూ పఠించాలని మెట్‌పల్లి గీత సత్సంగ్ అధ్యక్షుడు చత్రపతి అన్నారు. జగిత్యాలలోని గీతాభవన్‌లో భగవద్గీత క్లాసులు జరుగుతున్నాయి.

✦వైభవంగా నాగవెల్లి

గొల్లపల్లి: మండంలోని చిల్వకోడూర్ శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు నవీన్ శర్మ, భాస్కర్, శివకుమార్, గణేశ్ నాగవెల్లి కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కందుకూరి రవీందర్, ఉప సర్పంచ్ ఏశయ్య, ఆలయ చైర్మన్ దాసరి తిరుపతి, ఎంపీటీసీ మహబూబ్, ఆలయ వైస్‌చైర్మన్ కొమురయ్య, అల్లాడి గోవర్ధన్ పాల్గొన్నారు.

✦నియామకం

రాయికల్: బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడిగా ధర్మాజీపేటకు చెందిన పాలకుర్తి వెంకటేశ్‌గౌడ్‌ను నియమిస్తూ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాజేశ్ మంగళవారం తెలిపారు.

✦కంటివెలుగు వైద్యశిబిరం ప్రారంభం

ఇబ్రహీంపట్నం: మండలంలోని తిమ్మాపూర్‌లో కంటివెలుగు వైద్య శిబిరాన్ని ఎంపీపీ జాజాల భీమేశ్వరి, జెడ్పీటీసీ భారతి మంగళవారం ప్రారంభించారు. తహసీల్దార్ మహేశ్వర్, ఎంపీడీవో ప్రభు, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, సర్పంచు నేరేళ్ల హేమలత, వైద్యాధికారులు పాల్గొన్నారు.

✦వెంకట్రావ్‌పేటలో..

మల్లాపూర్: మండలంలోని వెంకట్రావ్‌పేటలో కంటివెలుగు పథకాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ వాహిని, సర్పంచ్ మమత ప్రారంభించారు.

✦హోటళ్ల నిర్వహణకు అనుమతివ్వాలి

మెట్‌పల్లి: రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలో అర్ధరాత్రి వరకు హోటళ్లు నిర్వహించుకునేలా అనుమతి ఇవ్వాలని మైనార్టీ నాయకులు మంగళవారం సీఐ లక్ష్మీనారాయణను కలిసి వినతిపత్రం ఇచ్చారు.

✦ఆర్థికాభివృద్ధి సాధించాలి

జగిత్యాలరూరల్: జగిత్యాల మండల పరిషత్ కార్యాలయంలో మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రెండో విడతలో మంజూరైన మూడు యూనిట్ల లబ్ధిదారులను జగిత్యాలరూరల్ ఎంపీడీవో రాజేశ్వరి లక్కీడ్రా పద్ధతిలో ఎంపిక చేశారు. సూపరింటెండెంట్ గంగాధర్ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగంపై సర్వే

సారంగాపూర్: గ్రామాల్లో మరుగుదొడ్ల వినియోగం, వాటి నిర్మాణంపై మంగళవారం సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో సర్వే నిర్వహించారు.

✦పరీక్ష పత్రాల లీకేజీ బాధ్యులను శిక్షించాలి

కథలాపూర్: టీఎస్‌పీఎస్సీ పరీక్ష పత్రాల లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలని బీఎస్పీ మండలాధ్యక్షుడు తెడ్డు శేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కథలాపూర్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు పాల్గొన్నారు.

✦డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక

కోరుట్ల: పట్టణంలోని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ యూనిట్లకు సంబంధించిన లబ్ధిదారులను స్థానిక కటుకం సంఘయ్య ఫంక్షన్‌హాల్‌లో మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. మేనేజర్ శ్రీనివాస్, ఆర్‌వో తిరుపతి, మెప్మా టీఎంసీ సంధ్య పాల్గొన్నారు.

✦మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు..

రాయికల్: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మైనార్టీ కార్పొరేషన్ లబ్ధిదారులకు లక్కీడ్రా పద్ధతిన ఎంపిక చేసినట్లు ఎంపీడీవో సంతోష్‌కుమార్ తెలిపారు. ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి పాల్గొన్నారు.

✦తహసీల్దార్‌కు వినతి

మల్లాపూర్: మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ, కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో వడగళ్ల వర్ష బాధిత రైతులను ఆదుకోవాలని తహసీల్దార్ రవీందర్‌కు బీజేపీ కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు దేశెట్టి భూమేశ్, పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం సత్యనారాయణ వినతిపత్రం అందించారు.

రైతువేదిక భవనానికి కిటికీలు బిగించాలి



కలెక్టర్‌కు విన్నవిస్తున్న మహేందర్‌రెడ్డి

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట గ్రామంలో రైతువేదిక భవనంలో కిటికీలు, తలుపులు బిగించాలని రైతుబంధు సమితి అధ్యక్షుడు బద్దం మహేందర్‌రెడ్డి కలెక్టర్ యాస్మిన్ బాషాకు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. భవనం బయట కిటికీలు లేకపోవడంతో దుమ్ము ధూళి, ఎలుకలు, కోతులు చేరి అపరిశుభ్రం చేస్తున్నాయన్నారు. సమావేశాల సమయంలో రైతులు కూర్చోలేని పరిస్థితి నెలకొందని వినతిపత్రంలో పేర్కొన్నారు. మరోవైపు రాళ్లవాగు ప్రాజెక్టు కుడికాలువ ద్వారా నీటిని వదిలి పంటలను కాపాడాలని భూషణరావుపేట రైతులు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.